
అల్విదా
కౌముది

# అల్విదా

కౌముది

సాహితీమిత్రులు
విజయవాడ.

**Alvida**

*an anthology of poems by Koumudi*

*2012, January*

*Compiled by : Khadar Mohiuddeen*
*Sahitimitrulu, # 28-10-26/1, Arundelpet, Vijayawada - 520 002,*

*Cell : 90009 76999*

*Available at Navodaya Publishers, Vijayawada - 2*

*Navodaya Book House, Kachiguda, Hyderabad*

*All branches of Visalandhra Book House*

*and Prajasakti Book House*

*e book : www.kinige.com*

*Cover Design : Ramana Jeevi*

*Photo Sketches : Pani & Javed*

*Printing : Sri Sri Printers, Vijayawada*

***₹ 100 /- $ 10***

# అల్విదా

కౌముది



అల్విదా-21, ఇలాగే వస్తుంది మార్పు-25, మూన్‌లో హనీమూన్-27, ముక్తివాహినీ విజయకరే - 29, ఏకాంతం - 32, ఉదయిస్తున్నాడు రేపటి రవి - 34, స్వపక్షవిచ్ఛేదం - 36, నీ పిలుపు - 38, ఒక వృక్షం.... - 40, పౌష్యనిశీథం - 42, అన్నీ - 43, నగరంలో క్రాంతి - 44, ఇంతకీ నేనెవర్ని - 52, కనబడుటలేదు - 56.

# అల్విదా

గీతశిల్పి వెళ్ళిపోయాడు
గీతం తెగిపోయింది
ఏ సంకేతమూ లేకుండా
ఎవ్వరికీ చెప్పకుండా
అనుకోకుండా తెగి
గాలిలో కరిగిపోయే నక్షత్రంలా
అకస్మాత్తుగా జారి
మట్టిలో కలిసిపోయే కన్నీటి చుక్కలా
ఉన్నట్టుండి హఠాత్తుగా
సభ మధ్యలోంచి తలవంచుకొని
షాయర్ వెళ్ళిపోయాడు
ముషాయరా ఆరిపోయింది.

పరువం పోయింది పరిమళం పోయింది.
కవి హృదయం పోయింది కవి ఉదయం పోయింది
సొగసు పోయింది సోయగం పోయింది
ఆదమరచి నిద్రపోతూన్న
బీదరాలి వక్షస్థలంమీద
సామాన్యుడు భద్రంగా దాచుకున్న
చిర రుచిర స్వప్నాల కెంపుమీద కవిత్వం సొంపుమీద
తిలంగిన్‌మీద తెలుగువాడిమీద

భాగ్యమతి మీద అభాగ్యులందరి నడినెత్తిమీద
మొన్నరాత్రి హఠాత్తుగా
మిన్నువిరిగి పడిపోయింది.

గీత శిల్పి వెళ్ళిపోయాడు
జ్యోతి ఆరిపోయింది.
జైళ్ళను, కన్నీళ్ళను, రైఫిళ్ళను, రాపిళ్ళను
సోదరులందరితో కలిసి
సాదరంగా పంచుకున్నవాడు
రాళ్ళను కవ్వించినవాడు
మోళ్ళను నవ్వించినవాడు
పరిస్థితుల కఠిన శిలా వర్షాలకు
పగిలిపోని ఆదర్శాల గాజుమేడ కట్టినవాడు
వర్గాలు వర్ణాలు వైషమ్యాలులేని
స్వర్గాలకోసం కలగన్నవాడు
అరుణధ్వజానికి అరుణోషస్సుకని
ఎర్ర ఎర్రటి ఆశలకు
ఎర్రటి కలలకు
అంకితమైపోయిన దీనబంధువు
బిందువులో ఇమిడిపోయిన సింధువు
అవనిని ఆకాశానికి ఎత్తినవాడు
ఆకాశాన్ని అవనిమీదికి దింపినవాడు
నిప్పులో మంచును
మంచులో నిప్పును
పుట్టించినవాడు
ఆడవాళ్ళ చొల్లులో అబద్ధాలలో

సానివాడల్లో సారాయికంపులో
నగ్నంగా చివికిపోయిన కవిత్వానికి
అగ్నిభిక్ష పెట్టినవాడు
ఉడుగణాల చెక్కిళ్ళమీది
ఉజ్వలమైన వెలుగును
మెరుపుకన్నె మెయివిరుపులోని
మనోహరమైన జిలుగును
వసంతాలకాంతినీ క్రాంతినీ మేళవించి

సంధ్యారాగసలిలాన్నీ జ్యోత్స్నాద్రవాన్నీ కలిపి
అపురూపమైన శిల్పాలకు
రూపసృష్టి చేసినవాడు

శబ్దాలకు ప్రాణాలు పోసి
సమరాలకు నడిపించినకవి
అపరాత్రి ఆకాశం మీద
పొడచూపిన అరుణఛవి

కలం విడిచి కలల్ని విడిచి కలకలం విడిచి
రక్తం కక్కుతూన్న క్షోభనూ క్షామాల్నీ విడిచి
అట్టకట్టిన చెక్కిళ్ళనూ క్రక్కటిల్లుతూన్న పెదవుల్నీ విడిచి

ఆకాశానికి చిల్లులు పొడిచే నిట్టూర్పుల్ని విడిచి
దుఃఖాల కొండల్ని మోస్తూ తిరిగే
చిన్న చిన్న గుండెల్ని విడిచి

ఉదయాల్ని విడిచి
సాహిత్య పదాల్ని విడిచి
వెన్నెల పువ్వుల్నీ పువ్వుల నవ్వుల్నీ విడిచి

ఇంద్ర ధనుస్సుల్నీ మందమారుతాల్నీ
తోటల్నీ తూనీగల్నీ విడిచి
సొంతగుండెలు దగా చేసే
సంఘాన్ని విడిచి
స్వరాన్నీ సంగీతాన్నీ జీవిత
సర్వస్వాన్నీ విడిచి

గీత శిల్పి వెళ్ళిపోయాడు
గీతం తెగిపోయింది.

*(మహాకవి, మహా నాయకుడు మఖ్దూమ్ మరణవార్త విని)*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=886**

* * *